నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

జడ్పీ సీఈవో నర్మద

తొర్రూరు/ దంతాలపల్లి ఆగస్టు 22 : వన మహోత్సవంలో భాగంగా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని జడ్పీ సీఈవో నర్మద సూచించారు. గురువారం మండలంలోని అమ్మాపురం గ్రామ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో, దంతాలపల్లి మండల కేంద్రంలో 'నాటుదాం ఒక చెట్టు.. అమ్మ పేరు మీద' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుమాధవ్, ఈజీఎస్ ఈసీ బిందు, పంచాయతీ కార్యదర్శి శ్రావణి, సిబ్బంది వినయ్‌కుమార్, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు మంజుల, యాకూబ్‌రెడ్డి, దంతాలపల్లిలో ఎంపీడీవో వివేక్‌రామ్, ఎంపీవో అప్సర్‌పాషా, పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

తొర్రూరు, ఆగస్టు 22: ఈ నెల 25న నిర్వహించే ఓబీసీ న్యాయవాదుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఐఎల్‌పీఏ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం దేవరాజ్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం డివిజన్ కేంద్రంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్‌రాజ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 25న హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ వద్ద జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఓబీసీ సభను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర నాయకులు మాదవకృష్ణ, సాయిని నరేందర్, నరహరి, తొర్రూరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి సైదులు, ఏజీపీ బండపల్లి వెంకన్న, సీనియర్ న్యాయవాదులు మహేశ్, ప్రేమ్‌చందర్, రఘురాంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, లాలు, శ్రీనివాస్, విజయ, పల్లవి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గ్రామాల వారీగా షెడ్యూల్ ప్రకటించాలి

నెల్లికుదురు, ఆగస్టు 22 : రుణమాఫీ లబ్ధిదారులకు గ్రామాల వారీగా షెడ్యూల్ ప్రకటించాలని సీపీఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు బ్యాంకు అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం బ్యాంకు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంకు అధికారులు అదనపు కౌంటర్లు ఏర్పాటు చేసి ఒక్కో గ్రామానికి 2 రోజుల సమయాన్ని కేటాయిస్తూ షెడ్యూల్ ప్రకటించాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. పార్టీ నాయకులు ఇస్సంపల్లి సైదులు, పెరుమాండ్ల పుల్లయ్య, తోట శ్రీను పాల్గొన్నారు.

ఉప్పరపల్లిలో పట్టపగలే చోరీ

కేసముద్రం, ఆగస్టు 22: ఉప్పరపల్లి గ్రామంలో గురువారం పట్ట పగలే చోరీ జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బుర్ర సంపత్ కేసముద్రంలోని ఓ మిల్లులో గుమస్తాగా, ఆయన భార్య గౌతమి ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తున్నది. గురువారం ఉదయం ఆయన విధులకు వెళ్లారు. పాఠశాల ముగిసిన తర్వాత గౌతమి సాయంత్రం ఇంటికి వెళ్లే సరికి ఇంటి వెనకాల తలుపులు తెరిచి ఉండడంతో అనుమానంతో బీరువా చూడగా ఆరు తులాల బంగారు ఆభరణాలు, రూ.6వేల నగదు కనిపించలేదు. పూర్తి విచారణ తర్వాత వివరాలు వెల్లడిస్తామని ఎస్సై మురళీధర్‌రాజు తెలిపారు.

రక్త పరీక్షలు నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 22 : జ్వరం వచ్చిన వారికి వైద్యులు రక్త పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మురళీధర్‌రావు అన్నారు. గురువారం ఆయన మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన హెల్త్ క్యాంపును సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలుతున్నాయని, అనుమానితుల నుంచి రక్త నమూనాలు సేకరించి జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్‌కు పంపించాలన్నారు. డెంగీ నిర్ధారణ అయిన వారికి పూర్తి చికిత్స అందజేయాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారి మానిక, ప్రసాద్, రామకృష్ణ, శృతి పాల్గొన్నారు.

రుణమాఫీపై రణభేరి

- మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై రైతుల కన్నెర్ర
- ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్
- బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మండలకేంద్రాల్లో ధర్నా
- తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం
- ప్రభుత్వం బిగొచ్చేదాక పోరాటం ఆపమన్న రైతులు

మరిపెడ: తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

రుణమాఫీ కోసం అన్నదాతలు పోరు బాటపట్టారు. మాట ఇచ్చి తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై జంగ్ సైరన్ మోగించారు. బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి గురువారం జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు చేపట్టా రు. ఎన్నికలకు ముందు రూ.2లక్షలలోపు రుణాలన్నీ మాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్టేసి చెప్పిన రేవంత్‌రెడ్డి, అధికారంలోకి వచ్చాక అనేక షరతులు పెట్టి ఆగం చేస్తున్నాడని రైతులు మండిపడ్డారు. నమ్మి ఓట్లేసి గెలిపిస్తే నట్టేట ముంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు, ఆధార్ కార్డులంటూ అనేక లంకెలు పెడుతూ గోస పుచ్చుకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి షరతులు లేకుండా లేకుండా రుణమాఫీ చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం అంతు చూస్తామని హెచ్చరించారు. సర్కారు దిగొచ్చేదాకా పోరాటం ఆపమన్నారు. మహబూబాబాద్, కురవి, తొర్రూరు, నర్సింహులపేట, బయ్యారం, ఇనుగుర్తి, గార్ల, మరిపెడ మండలకేంద్రాల్లో బీఆర్ఆర్ నేతలు తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేయడంతో పాటు రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

బయ్యారం: ర్యాలీ తీస్తున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, నాయకులు



ఇనుగుర్తి: తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన రైతులు

గార్లలో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సింహులపేటలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కురవి: 365 జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

దంతాలపల్లి: వరంగల్-ఖమ్మం రహదారిపై ధర్నా చేస్తున్న నాయకులు

డోర్నకల్ : గాంధీ సెంటర్‌లో ధర్నా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రుణమాఫీపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు

మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్

బయ్యారం: రుణమాఫీపై కాంగ్రెస్ సర్కారుకు చిత్తశుద్ధి లేదని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంతకు ముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో రైతులందరికీ రుణమాఫీ చేస్తామని రేవంత్‌రెడ్డి , ఇప్పుడు అనేక షరతులు పెట్టి మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ విషయంలో మంత్రులు తలో మాట మాట్లాడడంతో రైతుల్లో గందరగోళం నెలకొందని, అధికారులు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు సంతోషంగా ఉన్నారని, అలవిగాని హామీలిచ్చి కాంగ్రెస్ సర్కారు రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. పంటల అదును దాటిపోతున్నా ఇంతవరకు రైతు భరోసా ఊసెత్తడం లేదన్నారు. రైతులపై కాంగ్రెస్ సర్కారుకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని వరంగల్-ఖమ్మం రహదారిపై గురువారం రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రెడ్యా మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలన్నారు.

అడుగడుగునా ప్రభుత్వాన్ని నిలదీస్తాం

గూడూరు, ఆగస్టు 22 : రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తామని బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్‌రావు హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ సగం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదని, మండలంలో ఏ గ్రామంలోనైనా తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఎమ్మెల్సీ రవీందర్‌రావుపై కొంతమంది కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు కే దేవేంద్రచారి, సమ్మయ్య, స్వామి, రమేశ్, ఈర్య, రవి, నవీన్, శ్రీనివాస్, మోహన్, ఉపేందర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

VEHICLES FOR SALE

★TS03UD5115THIRUPATHI MAHINDRAYUVO TECH+ 405 DIGOLLENA 2023 Auction Date: 24-08-2024, Venue: Shriram Automall India Ltd, Punnel Cross Road Bollikunta, Warangal Cont: Shriram Finance Limited, H.No :15-1-237, 2nd Floor Opp: L.B. College, Mulugu Road, Cell: 9849981545, 9177772966.
NTW-14482

PLOT FOR SALE

★హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీగా మహేశ్వరం, కందుకూరు, ముచ్చర్లలో ప్లాట్లు, విల్లాలు, ఇండ్ల అమ్మబడును. న్యూయార్క్, సింగపూర్‌లా శ్రీశైలం హైవే... Cont: 8008091512.
NT-332632

TO-LET

★3 Bed Room Flat in GMR Brindavan, Waddepally, 5th Floor and Car Parking available for Rent. Contact Ph: 9849123115.
NT-331671

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

డీసీఈబీ నిధుల ఆడిట్ నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 22 : డీసీఈబీ (డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామ్ బోర్డ్) నిధుల ఆడిట్‌ను వెంటనే నిర్వహించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం డీఈవో రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏటా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి పరీక్ష పత్రాలను తయారు చేసి, సరఫరా చేసేందుకు డీసీఈబీ ఫీజులు రూ.25లక్షల వరకు వస్తున్నాయని, వాటి వివరాలను డీసీఈబీ చైర్మన్ ఉపాధ్యాయ సంఘాలకు తెలియజేయడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ యాకుబ్, సంజీవ పాల్గొన్నారు.

గ్రామాల్లో ఫీవర్ సర్వే నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 22 : గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో వైద్యాధికారులు, మెడికల్ ఆఫీసర్లు, ఎంపీహెచ్‌ఎలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో డెంగీ, మలేరియా, విష జ్వరాలు ప్రబలకుండా అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

విషజ్వరంతో జీపీ కార్మికుడి మృతి

చీన్యానాయక్ (ఫైల్)

ఇనుగుర్తి, ఆగస్టు 22 : ఇనుగుర్తి మండలంలో విష జ్వరంతో జీపీ కార్మికుడు మృతిచెందాడు. కుటుంబస భ్యుల కథనం ప్రకారం.. పాతతండా జీపీలో పనిచేస్తున్న ఇస్లావత్ చీన్యానాయక్(60)వారం రోజులుగా విషజ్వరంతో బాధపడుతున్నాడు. పరిస్థితి విషమించడంతో ఖమ్మం జిల్లాలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని అతడి కొడుకు నవీన్ ప్రభుత్వాన్ని కోరారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

కురవి, ఆగస్టు 22 : నేరడ శివారు చీమ్లాతండాలో గుడుంబా స్థావరాలపై గురువారం పోలీసులు దాడులు నిర్వహించారు. 30 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీశ్ తెలిపారు. సీరోలు పోలీసు స్టేషన్ పరిధిలోని బీల్యానాయక్ తండాలో సీరోలు ఎస్సై నగేశ్ ఆధ్వర్యంలో సిబ్బంది గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. 20 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి, 12 లీటర్ల గుడుంబాను సీజ్ చేశారు. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆగబోయిన రవి

హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాలి

కొత్తగూడ, ఆగస్టు 22 : ఆదివాసీల హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై పోరాడాలని ఆదివాసీ పోరాట సమితి, తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. షెడ్యూల్డ్ ఏరియా హక్కులు, చట్టాలను ప్రభుత్వం కచ్చితంగా అమలు చేయాలన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం అడవి బిడ్డలకు అన్యాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్ధబోయిన సంజీవ్, అల్లెం జంపయ్య, కుంజ నర్సింగరావు, మల్లెల సందీప్, లక్ష్మీనారాయణ, పవన్, మునేశ్ పాల్గొన్నారు.

పెద్దవాగులో పూడికతీత

కొత్తగూడ, ఆగస్టు 22 : కొత్తగూడ మండలంలోని తాటివారివేంపల్లి గ్రామ పంచాయతీ శివారులోని పెద్దవాగులో పూడికతీత పనులను మాజీ ఉపసర్పంచ్ గుగులోత్ సురేశ్‌నాయక్, బీఆర్ఎస్ ములుగు జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సురేశ్‌నాయక్ ప్రారంభించారు. గ్రామ శివారులోని పెద్దవాగును ఆనుకొని గ్రామస్తుల వ్యవసాయ భూములున్నాయని, నిరంతరం వెళ్లాలంటే రైతులు ఇబ్బందిపడాల్సి వస్తోందన్నారు.

రుణమాఫీ కోసం బ్యాంకుల్లో బారులు

యూనియన్ బ్యాంకులో బారులు తీరిన రుణమాఫీ కాని రైతులు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 22 : రుణమాఫీ కాని రైతులు గోస పడుతున్నారు. అటు వ్యవసాయ అధికారులు, ఇటు బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. గురువారం పట్టణంలోని యూనియన్ బ్యాంకు, ఇండియన్ ఓవర్సీస్, జిల్లా సహకార బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంకుల్లో రుణం మాఫీ కాని రైతులు బారులు తీరారు. పట్టణంలోని యూనియన్ బ్యాంకులో అయోధ్యపురం, ముడుపుగల్, అయ్యగారిపల్లి, బేతోలు గ్రామాలకు చెందిన రైతులు రుణమాఫీ వివరాలు తెలుసుకునేందుకు బారులు తీరారు.

విద్యార్థులు చదువుపై శ్రద్ధపెట్టాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 22 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్ఫూర్తి ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఈదులపూసపల్లి జడ్పీహెచ్ పాఠశాలలో ఆయన విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ బుక్స్‌ను అందజేశారు. ఆకుల శ్రీకాంత్, గోవర్ధన్, శ్రీనివాస్, రామ్మోహన్, కోటయ్య, శ్రీదేవి పాల్గొన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో వైద్య శిబిరం

తొర్రూరు, ఆగస్టు 22: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని బాల వికాస సెంటర్ మేనేజర్ వై రమ అన్నారు. మండలంలోని గోపాలగిరి గ్రామంలో గురువారం మెడికేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ కోట రమేశ్ 160 మందికి బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంజుల, కారోబార్ శ్రీధర్, బాల వికాస ప్రతినిధులు శైలజ, శోభారాణి, మెడికేర్ సిబ్బంది కిరణ్, రాధాకృష్ణ, సందీప్ పాల్గొన్నారు.

పీవైఎల్ రాష్ట్ర శిక్షణ తరగతులు

గార్ల, ఆగస్టు 22 : ప్రగతి శీల యువజన సంఘం రాజకీయ శిక్షణ తరగతులు మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సాగర్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జీ సక్రు, సీహెచ్ గణేశ్, మోతీలాల్, నర్సయ, ఆంజనేయులు, బండి రవి, సతీశ్, రజిత, కల్పన పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

పీఈటీ కొమ్ము రాజేందర్‌కు సన్మానం

కేసముద్రం, ఆగస్టు 22 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మాజీ సర్పంచ్ గంట సంజీవరెడ్డి అన్నారు. పారా ఒలింపిక్స్‌లో బ్యాడ్మింటన్ అంపైర్‌గా ఎన్నికైన పీఈటీ కొమ్ము రాజేందర్‌ను గురువారం కల్వల హైస్కూల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బండారు నరేందర్, ఎస్‌జీఎఫ్ఐ కార్యదర్శి జ్యోతి, పీఈటీలు విజయచందర్, సీహెచ్ ఐలయ్య, వీరారెడ్డి, కొప్పుల శంకర్, సునీత్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న చైర్మన్ వీరన్న, కమిషనర్ నరేశ్‌రెడ్డి, కౌన్సిలర్

డోర్నకల్, ఆగస్టు 22 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 1, 11, 12, 13, 14వ వార్డుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడంతోపాటు దోమల మందు ఫాగింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, కౌన్సిలర్లు కొండేటి హేమచంద్రశేఖర్, కొత్త రాధిక, ఫర్వీన్‌సుల్తానా, కో ఆప్షన్ సభ్యురాలు పచ్చిపాల మల్లికాంబ, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్ పాల్గొన్నారు.

జానపద కళలు మదిలో నిలిచిపోతాయి

డీపీఆర్వోకు పుష్పగుచ్ఛం ఇస్తున్న జానపద కళాకారులు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 22 : జానపద కళలు సజీవంగా, శాశ్వతంగా ప్రజల మదిలో నిలిచిపోతాయని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ప్రపంచ జానపద కళల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్రాచారి, గంగుల శ్రీనివాస్, కృష్ణమూర్తి, అంతయ్య, సత్యనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

గార్ల, ఆగస్టు 22: మర్రిగూడెం శ్రీ వేట వేంకటేశ్వరస్వామి ఆలయ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని బంజారా యువజన సేన సంఘం మండల నాయకుడు భూక్యా హరినాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఆలయ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ.. ఆలయానికి దాతలు ఇచ్చిన రూ. 2కోట్లు విరాళాన్ని ఎండోమెంట్ అధికారులు అభివృద్ధికి వాడకుండా దుర్వినియోగం చేస్తున్నారని, సమగ్ర విచారణ చేపట్టి బాధితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ మల్లిబాబు, భద్రూ, రాంసింగ్, శ్రీను, గోపీ, బిక్కు, పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు రసీదు అందిస్తున్న సీతారాములు

పీఆర్టీయూతోనే సమస్యలు పరిష్కారం

డోర్నకల్, ఆగస్టు 22 : పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారవుతాయని టీఎస్ పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంపటి సీతారాములు అన్నారు. గురువారం డోర్నకల్ ఎంపీపీఎస్ పాఠశాల, కేజీబీవీ పాఠశాల, ఎస్సీ బీసీ కాలనీ ఎంపీపీఎస్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డీఎస్ వినోద్ కుమార్, సభ్యులు కృష్ణారెడ్డి, అంగోత్ రమేశ్, ప్రభుదాసు, శ్రీధర్ పాల్గొన్నారు.

పగిడిద్దరాజు ఆలయంలో పొట్ట పండగ

ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

గంగారం, ఆగస్టు 22 : పూనుగొండ్ల గ్రామంలోని పగిడిద్దరాజు ఆలయంలో పెనక వంశీయులు గురువారం భక్తిశ్రద్ధలతో పొట్ట పండగను ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని శుద్ధి చేసి పసుపు,కుంకుమతో అలంకరించారు. వానకాలంలో ఆదివాసీలు పండించిన పంటలను దేవుడికి నైవేద్యంగా సమర్పించారు. పగిడిద్దరాజుకు ప్రత్యేక పూజలు చేసి, పగిడలను ఆలయ ప్రాంగణంలోని గద్దెలపై ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో పూజర్లు పెనక రాజేశ్వర్, సురేందర్, పురుషోత్తం, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు 9వ పేజీలో